RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
ప్రతి అక్షరం ప్రజాహితం
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -71 పేజీలు - 04 వెల - 04/- శుక్రవారం 20 డిసెంబర్ 2024



- ప్రపంచ బ్యాంక్ నుంచి 15వేల కోట్లు మంజూరు
- జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు
- గ్రామకంఠ భూముల సర్వేకు ఫీజుల మినహాయింపు
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం

**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు**

# 31వేల కోట్లతో అమరావతిని నిర్మించే ప్రణాళిక

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 19:
అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్ధతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. 'అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ,మిగతాది 2లో...



## పార్లమెంట్ ప్రాంగణంలో జై భీమ్ నినాదాల మోత

- అమిత్ షా క్షమాపణ చెప్పాలని విపక్షాలు డిమాండ్
- మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ కోరతూ ధర్నా
- రాహుల్, ఖర్గే తో సహా విపక్షాల బైఠాయింపు
- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి




న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 19: పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తెచ్చేందుకు బీజేపీ కుట్రలు

- అమిత్ షా వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ ఏపీ పీసీసీ చీఫ్
- అంబేద్కర్ ను అవమానించడం బీజేపీ అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యలు
- దళిత, గిరిజన వర్గాల మనోభావాలను దెబ్బతీశారంటూ ఫైర్

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 19:
దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు దైవంగా పూజించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను బీజేపీ అవమానించిందంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఆ పార్టీ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. అంబేద్కర్ పై వ్యాఖ్యలతో దళితులు, గిరిజనుల మనోభావాలను అమిత్ షా దెబ్బతీశారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ తో కలిసి బీజేపీ కుట్రలు పన్నుతోందని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.మనుస్మృతిని విశ్వసిస్తుంది కాబట్టే బీజేపీ అనుక్షణం రాజ్యాంగంపై దాడికి పాల్పడుతోందని అన్నారు.మిగతాది 2లో...



## సీతారామాంజనేయుల్ని ఎందుకు అరెస్టు చేయలేదు ?

### సీఐడీని ప్రశ్నించిన ఏపీ హైకోర్టు



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 19:
పీ హైకోర్టులో నటి జత్వానీ కేసులో నిందితులుగా ఉన్న ఐపీఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పై విచారణ జరిగింది.ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిది. ఏ 2గా ఉన్న సీతారామాంజనజేయులు కనీసం ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా వేయలేదని ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది. హీరోయిన్ జత్వానీని వేధించిన కేసులో.. కేసులు నమోదు కావడంతో ఇతర ఐపీఎస్‌లు, పోలీసులు ముందస్తు బెయిల్ కోసంకోర్టుకెళ్లారు. విచారణ పూర్తయ్యే వరకూ వారిని అరెస్టు చేయవద్దని కోర్టు చెప్పింది. తాజా విచారణ తర్వాత కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. సినీనటి కాదంబరి జత్వానీ ఫోర్జరీ డాక్యుమెంట్‌తో జత్వానీ తన భూమిని విక్రయించేందుకు ప్రయత్నించారని కుక్కల విద్యాసాగర్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఫిర్యాదు చేశారు. అదే రోజు ఉదయం 6 గంటలకు పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై ఏపీ పోలీసులు తప్పుడు కేసు పెట్టి ముంబై నుంచి అరెస్టు చేసితీసుకు వచ్చారని నలభై ఐదు రోజుల పాటు వేదించారని ఆరోపించారు. ప్రభుత్వం మారిన తర్వాత దీనిపై పోలీసులు విచారణ జరిపారు. కుక్కల విద్యాసాగర్ నుంచి ఫిర్యాదు అందకముందే జత్వానీని కేసులో ఇరికించేందుకు పోలీసులు ఉన్నతాధికారులు ప్రణాళిక రచించారని ఆరోపణలు ఉన్నాయి. విజయవాడ డీసీపీగా పనిచేస్తూ విశాఖకు బదిలీ అయిన అక్కడి నుంచి వచ్చిన తర్వాతే రిలీవ్ చేస్తామని గున్నీకి అప్పటి విజయవాడ కమిషనర్ కాంతి రాణా చెప్పారని హైకోర్టులో అడ్వకేట్ జనరల్ వదొచ్చర్లు. క్రమశిక్షణ సంఘం ముందు విశాల్ గున్నీ ఈ మేరకు వాంగ్మూలం ఇచ్చారన్నారు.




## అంబేద్కర్ కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై చర్చ జరగాలి

: సీఎం చంద్రబాబు

అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు!
పార్లమెంటులో రణరంగం
కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గుర్తింపు లభించలేదన్న చంద్రబాబు
అంబేద్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే అని వెల్లడి

## రామ్ గోపాల్ వర్మకు అక్రమంగారూ. 2.10 కోట్లు

- ఫైబర్ నెట్ దివాళా అంచున ఉందన్న జీవీ రెడ్డి
- 'వ్యూహం' సినిమాను ఫైబర్ నెట్ లో టెలికాస్ట్ చేసి రూ. 2.10 కోట్లు ఇచ్చారని ఆరోపణ
- అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని వెల్లడి




## పోరాటాలకు సమయం ఆసన్నమయింది..

- నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం: జగన్
- ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలతో జగన్ సమావేశం
- చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న జగన్
- చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని వ్యాఖ్య
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మండిపాటు



ఆంధ్ర ప్రగతి అనంతపురం డిసెంబర్ 19:
ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ మరోసారి విరుచుకుపడ్డారు. ఆరు నెలలు కూడా తిరగకముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని... ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వంపై రాలేదని ఆయన అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నేతలతో ఈరోజు జగన్ బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై మనమంతా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమయిందని జగన్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత వైసీపీకి అనుకూలంగా మారాలంటే ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని చెప్పారు. ప్రజల తరపున మనం గొంతు విప్పాలని పిలుపునిచ్చారు.
మిగతాది 2లో...

## ఇమామ్ లు,మౌజన్లకు గౌరవ వేతనం కొనసాగింపు..!



మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.
-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.
2లో

# అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తెచ్చేందుకు బీజేపీ కుట్రలు

(మొదటి పేజి తరువాయి)

బహిరంగ సభా వేదికలతో పాటు సాక్షాత్తూ పార్లమెంట్ లోనే అంబేద్కర్ ను అవమానిస్తున్నారని, హేళన చేస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా, ఏఐసీసీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ లో పలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వైఎస్ షర్మిల తెలిపారు.

## పోరాటాలకు సమయంఆసన్నమయింది..

(మొదటి పేజి తరువాయి)

నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం అని చెప్పారు.మన ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి మనం ఎంతో చేశామని జగన్ చెప్పారు. అంతకంటే ఎక్కువ చేస్తానని చెప్పి ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికీ చంద్రబాబు హామీలు ఇచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. వైసీపీ హయాంలో మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేశామని జగన్ చెప్పారు. మేనిఫెస్టోకు పవిత్రతను తీసుకొచ్చామని తెలిపారు. కరోనా వచ్చినా, ప్రభుత్వ ఆదాయం తగ్గినా, ఖర్చులు పెరిగినా సాకులు చూపకుండా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేశామని చెప్పారు. తప్పుడు హామీలతో ప్రజలను చంద్రబాబు నమ్మించగలిగారని... జగన్ చేశారు కదా... చంద్రబాబు కూడా చేస్తారేమోనని ప్రజలు నమ్మారని... అందుకే మనం పరాజయం చెందామని అన్నారు. ఆరు నెలలు గడవకుండానే చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని చెప్పారు. చంద్రముఖిని లేపడమంటే పులి నోట్లో తల పెట్టడమేనని ఆరోజు చెప్పానని... ఈరోజు దాన్ని చంద్రబాబు నిజం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నారని... ఇప్పుడు బిర్యానీ పోయింది, పలావు కూడా పోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు పథకాలు అందడం లేదని చెప్పారు. కరెంటు ఛార్జీల రూపంలో ప్రజలపై వేల కోట్ల భారాన్ని వేశారని మండిపడ్డారు. స్కామ్ ల మీద స్కామ్ లు నడుస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని చెప్పారు.

## రామ్ గోపాల్ వర్మకు అక్రమంగారూ. 2.10 కోట్లు

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 19:

ఏపీ ఫైబర్ నెట్ ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అప్పటి అధికారులు రూ. 2.10 కోట్లను అక్రమంగా చెల్లించారని చెప్పారు. 'వ్యూహం' సినిమాను ఫైబర్ నెట్ లో టెలికాస్ట్ చేసి... వర్మకు అక్రమ చెల్లింపులు చేశారని తెలిపారు. ఆ చిత్రానికి 18 లక్షల వ్యూస్ వచ్చినందుకు రూ. 2 లక్షలు చెల్లించాల్సి ఉండగా... రూ. 2.10 కోట్లు ఇచ్చారని దుయ్యబట్టారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఫైబర్ నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురి చేసిందని మండిపడ్డారు. అప్పటి ఏపీ ఫైబర్ నెట్ ఎండీ మధుసూదన్ రెడ్డిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జీవీ రెడ్డి తెలిపారు. వైసీపీ నేతల అక్రమాలు బయటపడకుండా కీలక పత్రాలను మార్చేశారని మండిపడ్డారు. కీలక దస్త్రాలను వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారని చెప్పారు. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించామని వెల్లడించారు.

## అంబేద్కర్ కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై చర్చ జరగాలి

**: సీఎం చంద్రబాబు**

ఢిల్లీలో చోటు చేసుకున్న పరిణామాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు పలు సూచనలు చేశారు. సున్నితమైన అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలని స్పష్టం చేశారు. మనం మంచి ఉద్దేశంతో మాట్లాడినా, చెడుగా ప్రచారం చేసేవారు ఉంటారని తెలిపారు. వ్యవసాయం దండగ అని అనకపోయినా, నేను ఆ మాట అన్నట్టుగా ప్రచారం చేశారని చంద్రబాబు వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గౌరవం లభించలేదని, అప్పట్లో అంబేద్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేశారు. వీపీ సింగ్ హయాంలో పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. అంబేద్కర్ కు ఎవరిద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై జరగాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి అమిత్ షా... అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడం తెలిసిందే. ఇవాళ పార్లమెంటు ప్రాంగణంలో బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మధ్య తోపులాట జరిగి పలువురు ఎంపీలు గాయపడి ఆసుపత్రిపాలయ్యారు. అమిత్ షాపై కాంగ్రెస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# 31 వేల కోట్లతో అమరావతిని నిర్మించే ప్రణాళిక

(మొదటి పేజి తరువాయి)

ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని ఆయన అన్నారు. అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ-డెమెన్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ దీనికిఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు.. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన.. లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్థానం, పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..ఇక, ఇప్పటి వరకూ డోలాయమానంలో ఉన్న

అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నిధులు ఇచ్చాయి.. 45 ఇంజనీరింగ్ పనులు 33,137 కోట్లతో పూర్తి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.. గ్రామకంఠ భూముల సర్వే, రికార్డింగ్ లో 48,899 సబ్ డివిజన్ చేయడానికి అర్జీలు వచ్చాయి.. వాటికి ఫీజు రాయితీ ఇస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నాయన.. వరదల్లో ముంపుకు గురైనవారి రుణాలపై యూజర్ ఛార్జీలు ఎత్తివేయడానికి, రుణాలు రీషెడ్యూల్ చేయడానికి మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. మార్క్ ఫెడ్ కు 1000 కోట్ల అదనపు రుణాన్ని పొందేందుకు ఆమోదం లభించింది.. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులకు రీడెండరింగ్ కు కేబినెట్ ఆమోదించింది.. హంద్రీనీవా కింద పుంగనూరు బ్రాంచి కెనాల్ కు పాత రేట్ల ప్రకారమే చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఔ౼ఖఅ జాయింట్ వెంచర్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. 1.06 లక్షల ఉపాధి అవకాశాలు ఈ జాయింట్ వెంచర్ ద్వారా వస్తాయన్నారు.. మరోవైపు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించనున్నాం.. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీల్లో ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు మంత్రి పార్థసారథి.. ఈ పథకాన్ని పునరుద్ధరించడం వల్ల 1.4 లక్షల మంది విద్యార్థులు ఉపయోగపడుతుందన్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లకు పుస్తకాల సరఫరాకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. ప్రభుత్వ కాలేజీలలో సైతం జేఈఈ వంటి పరీక్షలకు కావాల్సి ఏర్పాటు చేస్తాం అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కేబినేట్‌లో ప్రధానంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. హడ్కో ద్వారా రూ.11వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ ద్వారా రూ.5వేల కోట్ల రుణానికి ఆమోదం అభించింది. 45 పనులకు రూ.33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏకు అనుమతి ఇచ్చారు. బుడమేరు, పది జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు ఆమోదం ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం ఇచ్చారు. పోలవరం ఎడమ కాల్వ రీటెండర్‌కు అనుమతి ఇచ్చారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం తెలిపింది. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్‌టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు ఆమోదం. 1.41 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతుందని మంత్రి పార్థసారథి వివరించారు.

# పార్లమెంట్ ప్రాంగణంలో జై భీమ్ నినాదాల మోత

(మొదటి పేజి తరువాయి)

ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు‘ అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను‘ అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేడ్కర్‌ను అవమానించారు‘ అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది‘ అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

# ఇమామ్ లు,మౌజన్లకు గౌరవ వేతనంకొనసాగింపు..!

**-మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.**

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 19:

రాష్ట్రంలోని రూ. 5000 ఆదాయం లేని మస్జీద్ ల ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనాన్ని కొనసాగిస్తూ జీవో నెంబర్. 131 ను గురువారం జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇమామ్ ల గౌరవ వేతనాన్ని రూ. 10000, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ. 5000 ప్రకారం కొనసాగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని 5 వేల మస్జీద్ లకు ప్రభుత్వం కల్పించే గౌరవ వేతనం కొనసాగింపు అందుతుందని మంత్రి తెలిపారు. గౌరవ వేతనం కొనసాగింపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 5000 ఆదాయం లేని మస్జిద్ ల ఇమాములు మౌజన్ లకు గౌరవ వేతనం కొనసాగించడానికి సంవత్సరానికి రూ.90 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం కు అడుగడుగునా విఘాతం కల్పించి, మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఏర్పాటులో కూడా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఏర్పడిన గందరగోళాన్ని, పరిపాలన శూన్యతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నియమ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన వక్ఫ్ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.రాష్ట్రంలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరుపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీ లో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, ముఖ్య అధికార బృందంతో మంత్రి కూలంకషంగా చర్చించారు.

# మద్యం తాగి గొడవపడిన కేసులో ముద్దాయి అరెస్ట్



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు డిసెంబర్ 19:

షేక్. నషిమున్, వయస్సు 32 సంవత్సరాలు, భర్త లేట్ అర్షత్ వలి, ఆర్/ఓ ఇందిరేశ్వరం గ్రామం, ఆత్మకూర్ మండలం, నంద్యాల షేక్ షఫీ అలియాస్ సయ్యద్ షఫీ, సన్నాఫ్ ఎస్.హుస్సేన్ సాహెబ్, వయస్సు 44 సంవత్సరాలు, ఆర్/ఓ ఇంటి నెంబర్.1-92/2, శ్రీపతిరావుపేట గ్రామం, ఆత్మకూర్ మండలం, నంద్యాల జిల్లా16.12.2024 వ తేదీన రాత్రి సుమారు 11.10 గంటల సమయములో చిన్న తిరుమలయ్య పొలంలో మేపి రాత్రి పూట అక్కడే అపుకుంటారు. షేక్ షఫీ, పెద్ద తిరుమలయ్య కొడుకైన రాజ్ కుమార్, అర్షత్ వలి అందరూ కలిసి చలిమంట వేసుకుని మాట్లాడుకుంటూ ఉండగా, షేక్ షఫీ మరియు అర్షత్ వలి ఇద్దరు కూడా మద్యం తాగి, అర్షత్ వలి, షేక్ షఫీతో ఎందుకు మా గొర్రెల నుండి వేరుపడి మీ గొర్రెలను మేపుకుంటున్నావు అని అడుగగా, ఆ విషయములో వారిద్దరికీ మాటా మాటా పెరిగి ఇద్దరు గొడవ పడి, అసమయములో ఆర్షత్ వలి కోపముతో అక్కడ చలి మంటలో ఉన్న అగ్గితో ఉన్న కట్టే తీసుకుని షేక్ షఫీ వీపుపై కొట్టగా, షేక్ షఫీ కూడా ఆవేశములో అక్కడే ఉన్న గొడ్డలితో అర్షత్ వలి తలపై కొట్టగా, అతని తలకు రక్తపు గాయాలు అయ్యి కేకలు వేస్తూ క్రింద పడిపోగా షేక్ షఫీ అక్కడి నుండి పారిపోయాడు. వెంటనే చుట్టూపక్కల ఉన్న పెద్ద తిరుమలయ్య వాళ్ళు అర్షత్ వలిని ఆటోలో ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా, అక్కడ డాక్టర్ గారు పరీక్షించి ఆసుపత్రికి తీసుకొని వచ్చేలోపే అర్షత్ వలి చనిపోయాడు అని నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబందించి, చనిపోయిన అర్షత్ వలి భార్య అయిన షేక్. నసిమూన్ ఫిర్యాదు మేరకు 17.12.2024 వ తేదీన ఉదయం 06.00 గంటలకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.రాము క్రైమ్ నెంబర్.251/2024 యు/ఎస్ 105 బి ఎన్ ఎస్ మేరకు కేసు నమోదు చేయడమైనది. సదరు కేసుకు సంబందించి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూర్ డి. ఎస్. పి శ్రీ రామంజినాయక్ ఆదేశాలు మరియు సూచనల మేరకు, సదరు కేసులో ముద్దాయి అయిన షేక్ షఫీ ఆత్మకూర్ పట్టణం నందలి నంద్యాల టర్నింగ్ వద్ద ఉన్నాడు అనే రాబడిన సమాచారం ద్వారా అతనిని 18.12.2024 వ తేదీన పంచాయితీదారుల సమక్షములో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ సి.ఐ డి.రాము అరెస్టు చేసి 19.12.2024 వ తేదీన రిమాండు కు పంపడమైనది సార్. ఈ కేసు నందు ఎస్సై నారాయణరెడ్డి, హుస్సేన్ భాష ,ఏఎస్ఐ శంకర్ రెడ్డి ,సంజీవుడు, కానిస్టేబుల్స్ లక్ష్మణరావు, మౌలాలి , మదర్ సాహెబ్, రవి ,శివరాం, రాజశేఖర్ ,స్వర్ణ, లను డీఎస్పీ అభినందించారు.

## మంత్రి ఫరూక్ ను కలిసిన వక్ఫ్ బోర్డు ఛైర్మన్.



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 19:

రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను వక్ఫ్ బోర్డు ఛైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ పేషీ కార్యాలయంలో మంత్రిని కలిశారు. వక్ఫ్ బోర్డు ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలు, మైనార్టీల ఆస్తుల పరిరక్షణకు ప్రణాళికాబద్ధమైన చర్యలకు మైనారిటీ మంత్రిత్వ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మార్గ నిర్దేశకత్వంలో వక్ఫ్ బోర్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. సమావేశంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారుక్ షుబ్లి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

**-ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 19:

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు.గురువారం మహానంది మండల పరిధిలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడంతో పాటు వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేని, వాహనాలు నడిపిన వారికి 20 మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు వాహానానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని, హెల్మెట్, తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 20 డిసెంబర్ 2024

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు.!






## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి పాపిలి/నంద్యాల డిసెంబర్ 19: భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం ప్యాపిలి మండలంలోని బూరుగుల గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కార నిమిత్తం జిల్లాలోని 30 మండలాల్లోని 449 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దాదాపు 250 దరఖాస్తులు వస్తున్నాయని అందులో 75 శాతం భూ సమస్యలే ఉన్నాయన్నారు. రెవిన్యూ అధికారుల బృందమే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. ప్రధానంగా నా పేరు ఆన్లైన్ లో లేదని, వారసత్వంగా సంక్రమించిన భూముల్లో తగాదాలు, కొనుగోలు చేసిన భూములు ఆక్రమణకు గురయ్యాయని, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని తదితర అంశాలపై అధికంగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. వారసత్వంగా వచ్చిన భూములు సక్రమ భాగ పంపిణీ చేసుకోకపోవడం వల్ల కుటుంబ సమస్యలు తలెత్తి భూ సమస్యల పరిష్కార నిమిత్తం రెవెన్యూ శాఖకు దరఖాస్తులు ఇస్తున్నారన్నారు. స్థిరాస్తుల భాగంలో అందరికీ సమానహక్కు కోర్టు కల్పించినప్పటికీ అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములకు సక్రమ భాగ పంపిణీ సమస్యలు జిల్లాలో అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఏ సర్వే నంబర్, ఏ సబ్ డివిజన్, ఎంత విస్తీర్ణ గల భూములు సంబంధిత వ్యక్తుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేసుకుంటే భవిష్యత్ తరాలకు భూసమస్యలు తలెత్తవని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లాలో 17 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని ఏ జిల్లాలో లేని విధంగా నంద్యాల జిల్లాలో ఐదు లక్షల ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూముల్లో డి పట్టాలు ఇచ్చినప్పటికీ పంటలు వేసుకోక వలసలు వెళ్లడం, కాగితాలపై విక్రయాలు జరపడం వల్ల ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మన ఆస్తిని మనమే కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలో 447 గ్రామాలకు గాను 251 గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తే 14 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. వెబ్ ల్యాండ్ లో దాదాపు 25 వేల జాయింట్ ఎల్ పి ఎంలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టం సరిహద్దు ప్రాంతాల్లో భూములకు ధరలు అధికంగా ఉండడం వల్ల భూ అక్రమణలు, ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతుందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డోన్ ఆర్డిఓ నరసింహులు, మండల తాసిల్దార్ భారతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్యాపిలి మండలంలోని బోయవాని పల్లె గ్రామంలోని వాల్మీకి గుహలను కలెక్టర్ సందర్శించారు.

# కేవలం షో రాజకీయం కోసం కాంగ్రెస్ ఆరాటం.!

## -తోటి ఎంపీ లకు పార్లమెంట్ ఆవరణలో ప్రధమ చికిత్స అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందనకు పలువురు ఎంపీల అభినందనలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 19: ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పోటా పోటీగా నిరసనలు చేపట్టారు. ఈ పోటా పోటీ నిరసనల్లో ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయాలు అయ్యాయి. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదని, కేవలం షో కోసం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ నిరసన చేసిందని, కాంగ్రెస్ ఎంపీ ల వ్యవహారశైలిని అందరూ గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయాలు సరికాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ ను బుధవారం లోక్ సభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచేవిధంగా మాట్లాడాడని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ లు పార్లమెంట్ ఆవరణలో గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ ల నిరసన ర్యాలీ కి వ్యతిరేకంగా బిజెపి ఎంపీలు కూడా పార్లమెంట్ ఆవరణలో నిరసన ర్యాలీ చేశారు. పోటా పోటీ నిరసన ర్యాలీలో ఇద్దరు బిజెపి ఎంపీలకు బలమైన గాయాలు తగిలాయి. బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి తలకు బలమైన గాయం, మరో బీజేపీ ఎంపీ ముకేష్ రాజ్ పుత్ కు కూడా గాయాలు కావడంతో వారికీ వెంటనే నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి ప్రధమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఇద్దరు బీజేపీ ఎంపీలను ఆసుపత్రి కి తరలించారు. టీడీపీ ఎంపీ డాక్టర్ శబరి స్పందించిన తీరును పలువురు ఎంపీ లు అభినందించారు.

# హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబరు 19: పెండింగ్ లో ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్సు కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ నంద్యాలలో జరిగిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు, నాసర్ జి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాసర్ జి.హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతాం. ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ ధనుంజయ్,రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, సొంత భవనాలు లేనటువంటి హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించి ఇవ్వాలని, ప్రహరి గోడలు లేనటువంటి హాస్టలకు ప్రహరీ గోడలను నిర్మాణం చేపట్టాలని శిథిలావస్థకు చేరుకున్న హాస్టళ్లకు మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని,హాస్టల్లో ఖాళీగా ఉన్నటువంటి కుక్కు కమాటి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ సర్కిల్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు,నాసర్ జి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం లు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి సురేష్, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ వెంకటేష్, మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

## -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీజిల్లా నాయకుడు గాలి రవిరాజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
మనువాద మతోన్మాద కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మతోన్మాద చర్యను సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ ఖండిస్తుందన్నారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదే పదే అతడిని స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా అనటమే కాకుండా మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని ఏగతాళిగా మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారం లోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చేటని నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగం పై, ప్రభుత్వరంగ సంస్థలపై దాడి చేస్తున్నారన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఎంతయినా ఉందన్నారు. అమీషాను మంత్రి పదవి నుంచి తొలగించాల్సిని వారు డిమాండ్ చేశారు.

# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు ఘనంగా జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19: శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు గురువారం నాడు జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం(నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే) అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి. సుధాకర్ కుమార్ (సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, నంద్యాల), జి. శ్రీనివాసుల రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల), పి. రమేష్ కుమార్ (డెప్టిపూట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల),జి.రామయ్య (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ), కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి గారు మరియు కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం, భారతదేశం డిసెంబర్ 14న నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ను పాటిస్తుంది. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే అనేది ఇంధన పొదుపు ప్రాముఖ్యత గురించి భారతదేశంలోని ప్రజలలో అవగాహన కల్పించడం. శక్తి వృధాను తగ్గించడం, వనరులను కాపాడుకోవడంలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలి, ప్రతిరోజు మనం మనకి తెలియకుండానే ఎన్నో విధాలుగా శక్తిని వృధా చేస్తున్నాం. మన భూమి మీద ఉన్న సహజ వనరులను కాలుష్యం చేయడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుంది. ఈ గ్లోబల్ వార్మింగ్ మన భూమికి ఎంతో నష్టం చేస్తుంది. సహజ వనరులైన నీరు, గాలి, నేల వంటి వాటిని మనమే కాలుష్యం చేస్తున్నాం. బొగ్గు మనకి కావాలి అందుకోసం భూమిని తవ్వి తీసుకుంటున్నాం,తర్వాత ఆ భూమిని అలాగే వదిలేస్తున్నాం,అందువల్లనే మనకి భూకంపాలు వస్తున్నాయి. మనం ఇలాగే సహజ వనరులను నాశనం చేసుకుంటూ వెళ్తే మన భావితరాలకు అందించడానికి ఏమి ఉండదు. మనం శక్తిని పొదుపు చేసే మార్గాలను ఉపయోగించాలి, సౌర శక్తి అనేది సూర్యుని నుంచి వచ్చే శక్తి ఇటువంటి సహజ పద్ధతులను ఉపయోగించడం వల్ల మనం ఎనర్జీని కాపాడుకోగలం, మన కళాశాలలో కూడా చాలా సంవత్సరాల నుండి సౌర శక్తిని ఉపయోగిస్తున్నాం ఇది ఒక సహజ ప్రక్రియ సూర్యుని నుంచి వెలువడే కిరణాల నుంచి ఈ శక్తి తయారవుతుంది, సాధ్యమైనంత వరకు ఎనర్జీని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నాము. మీరు కూడా మీ వంతుగా ఇటువంటి సహజ వనరులను, ఎనర్జీని కాపాడే ప్రయత్నాలు చేయాలి అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యఅతిథి శ్రీ జి. శ్రీనివాసుల రెడ్డి (ఎగ్జిక్యూటివ్ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల) మాట్లాడుతూ మన నిత్య జీవితంలో మనం ఎలక్ట్రిసిటీ లేకుండా జీవనం సాగించలేకపోతున్నాం. ఉదయం లేచినప్పటి నుంచి ప్రతిక్షణం విద్యుత్ నీ ఉపయోగిస్తూనే ఉంటాం. అలా ఉపయోగించడంలో మనకు తెలియకుండానే దానిని ఎంతో వృధా చేస్తున్నాం, అవసరం లేకపోయినా లైట్లు, ఫ్యాన్స్ వేయడం ,బయటికి వెళ్లేటప్పుడు వాటిని ఆఫ్ చేయకపోవడం ఇలా మనకు తెలియకుండానే ఎంతో వృధా చేస్తున్నాం. వీటివల్ల తరువాత తరానికి నష్టం వాటిల్లుతుంది అది గ్రహించలేకపోతున్నాం, విద్యుత్ని మనం వృధా చేసినంత సులభం కాదు దాన్ని మళ్ళీ తిరిగి ఉత్పత్తి చేయడం,నేను అందులో పని చేశాను కాబట్టి నాకు తెలుసు అది ఎంత కష్టమైన పని అనేది .మనం సాధ్యమైనంత వరకు ఎనర్జీని సేవ్ చేయాలి, ఇలానే ఉపయోగించుకుంటూ దానిని వృధా చేసుకుంటూ వెళ్తే మన భావితరాలు ఎంతో బాధ పడాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఎనర్జీని, సహజ వనరులను కాపాడుకుంటూ వాటిని రక్షించాలి అని తెలిపారు. ముఖ్యఅతిథి జి. సుధాకర్ కుమార్ (సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల) మాట్లాడుతూ 1991లో ఈ జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం





ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమేకాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తుంది. సహజ వనరులు మరియు ఇంధనాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత,వాటిని కాపాడుకుంటేనే రేపటి తరంకి వాటి గురించి తెలుస్తుంది. మనం మనకి తెలియకుండానే ఎన్నో విధాలుగా సహజ వనరులను, ఎనర్జీని వృధా చేస్తున్నాం. వీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలగాలి అందుకే మేము కొన్ని కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లి అక్కడ పిల్లలకు వీటి గురించి తెలియజేసేలా ప్రయత్నించాము. రేపటి తరం జీవించడానికి వీటి అవసరం ఎంతో ఉంది అటువంటి అప్పుడు మనం వీటిని కాపాడుకోవడం అనేది ఎంతో ముఖ్యమైనది,మా చిన్న వయసులో మాకు ఎటువంటి విద్యుత్ సౌకర్యాలు లేవు అప్పటికి ఇప్పటికే ఎంతో మార్పులు వచ్చాయి, ఇప్పుడు విద్యుత్ లేకుండా కొద్దిసేపు కూడా ఉండడం చాలా కష్టం అటువంటిది మనం వీటిని ఇలాగే వృధా చేసుకుంటూ వెళ్తే భవిష్యత్తులో ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది,కాబట్టి మీరు వీటిపై అవగాహన కల్పించుకుని అందరికీ తెలియజేసి వీటిని రక్షించి ప్రయత్నం చేయాలి అని తెలిపారు. ముఖ్యఅతిథి పి. రమేష్ కుమార్ మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ డిపార్ట్మెంట్ వారు 1991 నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం వాటిని రక్షించుకోవడం ముఖ్య ఉద్దేశం, మనం ఇలాగే ఎనర్జీని కాపాడుకోకుండా వృధా చేసుకుంటూ వెళ్తే మన భావితరాలు ఎంతో బాధపడవలసి వస్తుంది. మన నిత్య అవసరాల్లో విద్యుత్ లేకుండా జీవించడం చాలా కష్టం, కానీ మనం ఉపయోగించే వాటిలోనే కొంచెం మన అనవసర పనులను తగ్గించి కొంచెం తక్కువ ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి , తక్కువ ఎనర్జీ అవసరమయ్యే లైట్స్ ని ఉపయోగించడం, సోలార్ ఎనర్జీని ఉపయోగించడం వంటి వాటి వల్ల ఎనర్జీ సేవ్ అయ్యే అవకాశం ఉంది, ఇటువంటి కొన్ని పనులు చేయడం వల్ల మనం ఎనర్జీని మరియు ఇంధనాలను, సహజ వనరులను కాపాడుకోగలుగుతాము అని తెలిపారు.

ముఖ్యఅతితి రామయ్య మాట్లాడుతూ ఈ నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే ముఖ్య ఉద్దేశం ఎనర్జీ మరియు విద్యుత్ పొదుపు చేయడం. ఇది పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, మనం వీటిని పొదుపు చేయకుండా వృధా చేసుకుంటూ వెళ్తే భవిష్యత్తులో బాధపడాల్సిందే మనమే, మనం వీటిని కాపాడడం కోసం పెద్దపెద్ద పనులు చేయాల్సిన అవసరం లేదు మన నిత్యవసరంలో మనం ఉపయోగించే వాటిని కొంచెం తక్కువగా ఉపయోగించి, మనకి అవసరం లేకుంటే లైట్స్ ఆఫ్ చేయడం,సోలార్ ఎనర్జీ ఇది ఒక సహజ ప్రక్రియ సూర్యుడు నుంచి వెలువడే కిరణాలను నుంచి ఈ శక్తి తయారవుతుంది ఇదే కొన్ని సంవత్సరాల నుంచి మన ఈ కళాశాలలో చైర్మన్ ప్రొఫెసర్ జి .రామకృష్ణారెడ్డి ఉపయోగిస్తున్నారు, ఇందువల్ల కూడా ఎనర్జీ అనేది మనం కాపాడినట్లే అవుతుంది ఇటువంటి కొన్ని పనుల వల్ల మనం ఎనర్జీని కాపాడగలం ఇది అందరూ పాటించాలి అని తెలిపారు.

కళాశాల అధ్యాపకులు వెంకట్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే ని డిసెంబర్ 14వ తేదీన జరుపుకుంటాము. ఎనర్జీని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఎనర్జీని కాపాడడం వలన మన భావితరాలకు అందజేయగలుగుతాం. ఎనర్జీని ఎక్కువగా ఉపయోగించకుండా అవసరమైన అంతవరకు ఉపయోగిస్తూ, ఎనర్జీ తక్కువగా వృధా అయ్యే లైట్స్,సోలార్ ఎనర్జీలు వంటి వాటిని ఉపయోగించాలి అని తెలిపారు. కళాశాల అధ్యాపకులు విజయ్ కాంత్ మాట్లాడుతూ మన భూమి యొక్క అందం ఏమిటంటే సహజ వనరులను మనకుఅందజేయగలదు,ఉదహరణకు సూర్యుడి కిరణాల నుంచి తయారయ్యే సోలార్ ఎనర్జీ (సౌర శక్తి) ,బొగ్గు వంటి ఇంధన వనరులు వంటి వాటిని మనకి భూమి అందజేయగలదు. కానీ మనం వాటిని గ్రహించలేక ఇష్టం వచ్చినట్లు ఉపయోగిస్తూ వాటినీ వృధా చేస్తున్నాం. నేటి వ్యర్థం- రేపటి కొరత అనే విషయాన్ని మనం గ్రహించలేకపోతున్నాం. ఇకనుంచి అయినా మనం సహజ వనరులను, ఇంధనాలను, ఎనర్జీని తక్కువగా ఉపయోగిస్తూ వాటిని కాపాడుకునే ప్రయత్నాలు చేయడం మన బాధ్యత అని తెలిపారు.

చివరగా ఈ కార్యక్రమం విచ్చేసినటువంటి ముఖ్య అతిధులైన శ్రీ జి. సుధాకర్ కుమార్, శ్రీ జి. శ్రీనివాసుల రెడ్డి, పి. రమేష్ కుమార్, జి. రామయ్య ని సన్మానించి, జాతీయ గేయ ఆలాపనతో కార్యక్రమం ముగిసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





## రాష్ట్రస్థాయి లెవెల్ కంపెనషన్స్ ట్రోఫీ నీ ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్ , రాంప్రసాద్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మంగళగిరి డిసెంబర్ 19:
మంగళగిరి నందు జరిగిన రాష్ట్రస్థాయి కంపెనషన్స్ ట్రోఫీ నీ ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ మరియు న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర స్పోర్ట్స్ మినిస్టర్ రాంప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు యువకులకు క్రీడలు చాలా ముఖ్యమైనదని మనిషి హెల్తీగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరమని క్రీడలు ఆడడం వల్ల మనిషి ఉల్లాసంగా ఉండటమే కాకుండా వాటి వల్ల సంపాదించిన సర్టిఫికెట్స్ ద్వారా గవర్నమెంట్ ఆఫీసులలో ఉద్యోగాలు సంపాదించవచ్చని ఆరోగ్యపరంగా కూడా స్పోర్ట్స్ చాలా ముఖ్యమైనవని తెలిపారు.ద

## రాజనగరం లో ఈ నెల 21, 22 వ తేదీలలో మెగా మెడికల్ క్యాంప్.

**-ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు వైద్య సేవలు.**

**-ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి.**



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ,డిసెంబర్ 19:
మండల పరిధిలోని గుంపుర మాన్ దిన్నె మజరా రాజన గరం గ్రామంలో డిసెంబర్ 21, 22వ తేదీ మెగా మెడికల్ క్యాంపు నిర్వహి స్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త మాల పాటి పుల్లయ్య చౌదరి పేర్కొ న్నారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ హైదరా బాద్ మరియు మేడికవర్ కర్నూలు వారి సహకారంతో నిర్వహించే ఈ మెడికల్ క్యాంపునుఅమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించే మెడికల్ క్యాంపు అమెరికన్ తానా ప్రెసిడెంట్ శృంగవరపు నిరంజన్ మరి యు ఆళ్లగడ్డ శాసనసభ్యు రాలు భూమా అఖిలప్రియ ప్రారంభిస్తారనిపేర్కొన్నారు .శిరివెళ్ల మండలం రాజానగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించే మెగా మెడికల్ క్యాంపును గ్రామ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కొని వైద్య సేవలు పొందవచ్చ ని పుల్లయ్య చౌదరి పిలుపునిచ్చారు.

## అమిత్ షా మీ మాట తీరు మార్చుకో

**- లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బుధవారం ఉదయం పార్లమెంట్ సాక్షిగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని పదేపదే తలుచుకునే బదులు భగవంతున్ని స్మరించుకుంటే స్వర్గంలో మోక్షం దక్కుతుందని నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఉద్దేశించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పత్రికా ప్రకటన ద్వారా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోర్ కమిటీ సభ్యులు సొగరాజు మునెయ్య అన్నారు. స్వర్గం నరకం అనేవి ఈ భూమి మీదే ఉన్నాయి మరెక్కడో లేవు ప్రపంచాన్ని, మానవాళి నివసించే మెరుగైనదిగా తీర్చిదిద్దడంలోనే మన భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా లాహెూర్ సెంటర్ జైల్లో ఉరికొయ్యను ముద్దాడి ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ గారు అన్న మాటలను కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు గుర్తు చేశారు. దైవత్వాన్ని మించిన మానవత్వాన్ని అనువణువు నింపుకొని వెలివాడలో ఉదయించిన క్రాంతి సూర్యుడు ప్రపంచ జ్ఞాన సంపదను సొంతం చేసుకుని జ్ఞానానికి ప్రతీకగా ఎవరెస్టు శిఖరం ఎత్తుకు ఎదిగి ప్రపంచమే భారతదేశం వైపు తొంగి చూసేలా చేసిన ఏకైక భారతీయుడు భారత రాజ్యాంగ పితామహుడు బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అన్నారు. భారత దేశ పేరు ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఆ మహనీయుని గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే మీ రాజకీయ భవిష్యత్తు శూన్యమవుతుందని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు సొగరాజు మునయ్య కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను హెచ్చరిస్తూ మీలో ఉన్న మతోన్మాద భావజాలాన్ని పార్లమెంటులో వ్యక్తపరచడం తేటతెల్లమైందని మనువాదానికి పాడె కట్టే రోజు దగ్గరలోనే ఉందని మీరు వెంటనే ఆ మహనీయుని పాదాల చెంత మోకరిల్లి క్షమాపణలు కోరకపోతే దేశవ్యాప్తంగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి మీ రాజకీయ భవిష్యత్తును అంధకారవలయంలోనికి నెట్టివేస్తామని హెచ్చరించారు. మానవ జీవిత అంతిమ లక్ష్యం దేవుడో,, స్వర్గమో కాదు గౌరవప్రదంగా జీవించడం లో నీకు నమ్మకం ఉంటే నిన్ను నీవు సంస్కరించుకోవడంఅన్నిటికన్నా ఉత్తమమైన పని అన్న అంబేద్కర్ గారి మాటలను గుర్తు చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య విలువలతో కూడిన భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కేంద్ర హెూం మంత్రి పదవిలో ఉండి శాసనాలు చేసే చట్టసభలలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఉద్దేశించి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని నీకు చేతనైతే అసమాన తల నుండి స్వేచ్ఛ దానికోసం పోరాడు అంతేకానీ జై భీమ్ నినాదాలతో బాబాసాహెబ్ అని ఆ మహనీయుని పేరు పార్లమెంటులో వినగానే నీకు వెన్నులో వణుకు పుట్టి కలవర పాటు చెందకు అని ఆయన పత్రికా ప్రకటన ద్వారా అమిత్ షా కు హితబోధ చేశారు. బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురించి ఎవరైనా సరే తప్పుగా మాట్లాడిన తక్కువ చేసి మాట్లాడిన చూస్తూ ఊరుకోమని ఆ మహనీయుని గురించి కారకూతలు చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి న్యాయపరంగా ముందుకు వెళ్తామని ఊరుకునే ప్రసక్తే లేదని పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. పది సంవత్సరాలమే ప్రభుత్వ పరిపాలనలో మతోన్మాద మనువాదంతో దేశం మగ్గిపోతుందని నేడు ప్రజాస్వామ్య దేశంలోని ప్రజా ప్రతినిధుల పరిపాలనలో ఉన్నామా లేక మతోన్మాదులు మనువాదులు రౌడీలు రాబందులై రాజ్యమేలుతున్న రాక్షస నిరంకుశ నియంత్రత్వ పరిపాలనలో ఉన్నామా అన్న అనుమానంలో ప్రజలు భయం గుప్పిట్లో మగ్గిపోతున్నారని మనువాద భావాజాలంతో పార్లమెంటు సాక్షిగా మాట్లాడుతున్న మీ మాట తీరు మార్చుకోకపోతే త్వరలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు తీసుకువెళ్తామని పత్రిక ప్రకటన ద్వారా ఆయన హెూం మంత్రి అమితాషా ను హెచ్చరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ

# శ్రీనివాస్ సెంటర్లో సిపిఐ ధర్నా



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరుస్తూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య భాస్కర్ జి నాగరాముడు ఏ ధనుంజయ్ పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని దురుద్దేశంతో మోడీ అమిత్ షా నేతృత్వంలో మతవాదాన్ని నెత్తికెత్తుకుని బిజెపి పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు అంబేద్కర్ కు బదులు ఏ హిందూ దేవుడినైనా తలుసుకుంటే స్వర్గానికి వెళతారని వ్యాఖ్యానించడం దుర్మార్గమని అన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు బాబా ఫక్రుద్దీన్ సుంకయ్య నాగరాముడు ధనుంజయ్ మాట్లాడుతూ.. భారతదేశానికి రాజ్యాంగ రూపకల్పన చేసిన నిర్మాత దళిత ముద్దుబిడ్డ అయినా డాక్టర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే అని అన్నారు. తక్షణమే అమీషాను పార్లమెంటు నుండి బర్తడే చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న మహానంది సిపిఐ మండల నాయకులు సామేలు వెంకటేశ్వర్లు గోస్పాడు సిపిఐ మండల నాయకులు హరినాథ్ జిలాని ఆళ్లగడ్డ సిపిఐ నాయకులు నరసింహులు ఇసుకపల్లి సిపిఐ నాయకులు మధు పాములేటి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ పట్టణ ఏఐవైఎఫ్ నాయకులు రవికుమార్ విష్ణు సిపిఐ ఏఐటీయూసీ నాయకులు వందమంది పాల్గొనడం జరిగింది.

## ఎన్ ఎండి ఫిరోజ్ ఆదేశాలతో 38వార్డులో వేగంగా అభివృద్ధి పనులు.

**-38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడుకు కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం ఎండి ఫిరోజ్ ఆదేశాల మేరకు ఇటీవల వార్డు పర్యటన భాగంగా జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలో భాగంగా పాస్టర్ సురేష్ కుమార్ సమస్యను ఎన్నండి ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్లగా చర్చికి వెళ్ళడానికి రోడ్డు సరిగ్గా లేదు అని ఎన్నండి ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అక్కడే ఉన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు తెలియజేయగా వెంటనే సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి రోడ్డు పనిని 24 గంటల్లో పూర్తి చేసినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం 5సంవత్సరాల లోపు వైస్సార్ నగర్, నందమూరి నగర్ ని పూర్తి అభివృద్ధి చేస్తానని అలాగే వైసీపీ ప్రభుత్వం వల్లే 38 వార్డులో విస్తరణ పనులు పూర్తి కాకుండా ఆగిపోయాయి. రోడ్డులో ఉన్న గుంతలు కారణంగా తరచూ ప్రమాదాలకు గురవుతున్నాం. దాదాపు 6 నెలలుగా దుమ్ము, ధూళితో నానా అవస్థలు పడుతున్నాం. ఈ రోడ్డుపై ప్రయాణంతో తరచూ వాహనాలు రిపేర్కు వస్తున్నాయి. రోడ్డుపై ఉన్న దుమ్ము నివాసాల్లోకి రావడంతో భోజనం తినడానికి చాలా ఇబ్బందిగా ఉంటోంది.రోడ్డుపై ఏర్పడిన గుంతలు కారణంగా వంద మందికిపైగా వార్డు ప్రజలు గాయపడ్డారు. వర్షకాలంలో రోడ్డు ఏదో గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది ,అలాగే 38 వార్డులో విస్తరించే క్రమంలో చేపట్టిన పనులను అసంపూర్తిగా వదిలేశారు. దీని వల్ల గుంతలు, దుమ్ము, ధూళి మధ్య ప్రయాణం సాగించలేక వాహనదారులు నరకయాతన పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డుపై గుంతల్లో పడి కాళ్లు చేతులు విరిగి ప్రాణాలు పోతున్నా కానీ స్థానిక వైసిపి కౌన్సిలర్ కు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకున్న పాపాన పోలేదని గుర్తుచేశారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే హిందూ - ముస్లిం ఐక్యత కు నాంది.ఇన్సాఫ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన త్యాగపూరిత ఫలితాలే హిందూ ముస్లిం ఐక్యతకు నాందని స్వాతంత్ర సమరయోధులు యువ కిశోరులు. అష్ఫాఖుల్లా ఖాన్. పండిత రాంప్రసాద్ బిస్మిల్ 97వ వర్ధంతి సందర్భంగా ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలోస్థానిక సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటాలకు ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు. ఎస్ రియాజ్..ఎస్ బాబా ఫక్రుద్దీన్.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సుంకయ్య ఎస్.జిలాని భాష పూలమాల లేసి నివాళులర్పించడం జరిగిందని ఇన్సాఫ్ పట్టణ కన్వీనర్ ఎస్ కలాం తెలిపారు.ఈ కార్యక్రమంలో.సిపిఐ జిల్లా కార్యదర్శి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల పట్టణ అధ్యక్షులు మా భాష. సిపిఐ మండల కార్యదర్శి హరినాథ్.సిపిఐ నాయకులు ఎస్. దప్పు. ఖలీల్.సూర్య బాబు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య.జిల్లా నాయకులు తుపాకుల వెంకటేశ్వర్లు. గిరిజన నాయకులు లక్ష్మయ్య. ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.. దేశంలో స్వాతంత్ర కోసం పోరాట ఉద్యమాలు జరుగుతున్న రోజుల్లో1927 డిసెంబర్ 19న బ్రిటిషర్లచే ఉరి తీయబడిన అమరవీరులు, భారత స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవకారులు అష్ఫాఖుల్లా ఖాన్. పండిత రాంప్రసాద్ బిస్మిల్ ల మధ్యన చాలా పోలికలు ఉన్నాయని ఇరువురు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్పూర్ కు చెందినవారు. పాఠశాలలో చదువుతున్నప్పుడే విప్లవ భావాలు ఆలవడ్డాయని ఇరువురు మధ్యలోనే చదువు మానేయడము జరిగిందని ఇరువురు ఒకే విప్లవోద్యమ సంస్థలో సభ్యులయ్యారని బ్రిటిష్ వ్యతిరేక కార్యకలాపాలలో ఇరువురు చురుగ్గా పాల్గొన్నారనిఆంగ్లేయులను కలవరపెట్టిన “కాకొరి రైలు దోపిడీ” సంఘటనలో ఇరువురు ప్రధాన పాత్ర నిర్వహించారని ఆంగ్ల ప్రభుత్వం ఇరువురికి ఉరి శిక్ష విధించిందము జరిగిందని అన్నారు. పండిత రాంప్రసాద్ బిస్మిల్ ను గోరఖ్పూర్ జైలులో, అష్ఫాఖుల్లా ఖాన్ ను ఫైజాబాద్ జైలులో ఒకేరోజు, ఒకే సమయాన ఆంగ్లేయులు ఉరి తీశారని జీవిత పర్యంతం ఈ ఇరువురు హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రతీకలుగా నిలిచారు.అందువల్ల డిసెంబర్ 19న హిందూ - ముస్లిం ఐక్యతా దినోత్సవం జరుపుకుంటూ ఆ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

## గడచిన 24 గంటల్లో విజిబుల్ పోలీసింగ్ లో క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు.

**-జిల్లాలో విశ్రుతంగా సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 19:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం మరియు మధ్యం,ఇసుక,గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు మరియు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు/పట్టణాలలో సైబర్ క్రైమ్ నేరాలపై విశ్రు తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.
జిల్లాలో సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు/పట్టణాలలో విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని,మియొక్క వ్యక్తిగత వివరాలు అనగా ఓటిపి బ్యాంక్ వివరాలు,ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని,ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ **www.cybercrime.gov.in** లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.
జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విశ్రుతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 413 మందిని గుర్తించి 1,51,805/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే 15 మందిని గుర్తించి వారి వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మధ్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 72 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 52 కేసులు నమోదు చేసి 4250/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది.
డోన్ సబ్ డివిజన్ బనగానపల్లి టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు 8 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 4,400/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. డోన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో మట్కా ఆడుచున్న వ్యక్తిని కనిపెట్టి ఒక కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యడంతోపాటు తదుపరిచర్య నిమిత్తం1180/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో నాటు సారాయి ,అక్రమమధ్యం నియంత్రించడంలో భాగంగా 03 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 10 (180 ఎం ఎల్) మధ్యం బాటిళ్ళు,80 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది.